—యం. జయశ్రీ

## లవ్ ట్రా(ప్)క్

# సీక్రెట్

ఏ రోజూ అదే బస్ – అదే రూట్ – అదే డ్రైవ్ కండక్టర్ "ప్రకాష్ – నగేష్" అని చూసి పలకరింపు గా నవ్వాడు.

ప్రకాష్ అభిమన్యుడిలా అందర్నీ మోచేతుల్తో నెట్టుకొంటూ బస్ మధ్యలోకి వెళుతున్నాడు.

ఒక చేత్తో బాబుని పట్టుకోలేక మరొక చేత్తో రన్నింగ్ బస్‌లోకి రాడ్‌ను పట్టుకోలేక అవస్థ పడుతూ ఒక మహిళ –

"ఇటివ్వండి – బాబుని నేను తీసుకొంటాను" చనువుగా ఆమె చంకలోని బాబుని తీసుకున్నాడు ప్రకాష్.

"థాంక్సండీ....!"

"ఫర్వాలేదు – మీకీ రూట్ కొత్తా?"

"అఫ్ కోర్స్, నేనీ హైదరాబాద్‌కి కొత్త – సిటీబస్‌ల గురించి బుక్స్‌లో చదవడం – ఈ రోజు ప్రత్యక్షంగా అనుభవిస్తున్నా" నవ్వుతూ అంటోంది ఆమె.

"బాబు బాగా ముద్దొస్తున్నాడు – అచ్చం మీ పోలికే" కాస్త చనువు ఎక్కువే తీసుకొంటున్నాడు ప్రకాష్.

ఆమె ఏం మాట్లాడలేదు – నవ్వింది.

"మీరిలా – ప్రతివారం మార్కెట్‌కి వస్తారా?"

"తప్పదుగా... మా శ్రీవారికి మార్కెట్ చేసే టైముండదు"

కాస్త దూరంగా ఉన్న నగేష్ అప్పుడప్పుడు వీరివైపు చూస్తున్నాడు.

ప్రకాష్ చాలా హెల్పింగ్ నేచర్! ఇలానే తరచూ ఆమె చాలా అందంగా వుంటే హెల్ప్ చేస్తుంటాడు.

నవ్వేటప్పుడు ముందువరసలో ఉన్న పంటి మీద పన్ను ఆమె కు చాలా తమాషాగా – అందంగా ఉంది.

ప్రకాష్ – నగేష్ దిగే స్టేజి వచ్చింది.

ఆమె కూడా అదే స్టేజిలో దిగింది.

"పాపం... బాబు నెత్తుకొని మీ ఇంటికి చాలాదూరం నడవాలా?" ప్రకాష్ అంటున్నాడు.

"లేదండీ... మా ఇల్లు చాలా దగ్గరే..."

ఓ... మర్చిపోయా... ఇది మావారి విజిటింగ్ కార్డ్ – ప్లీజ్ ఒకసారి రండి మా ఇంటికి" బ్యాగ్‌లోంచి కార్డ్ తీసి ఇచ్చి ఆహ్వానించింది.

"ఓ... ష్యూర్ – బై... బై" అంటూ కదిలాడు ప్రకాష్ ఆ కార్డ్ తీసుకొని చూస్తూ.

ఒక వారం తర్వాత–

అదే బస్ – అదే డ్రైవ్ – అదే రూట్

ప్రకాష్ నగేష్ ఇద్దరూ బస్ ఎక్కారు.

బస్‌లో ఒక ముసలామె మనవడ్ని పట్టుకోలేక తెగ అవస్థ పడుతోంది. నగేష్ ప్రకాష్‌ని మోచేత్తో నెడుతూ–

"చూడు – భాయ్ – వెళ్లి కాస్త ఆమెకు హెల్ప్ చేయరాదు?

మాట్లాడ లేదు ప్రకాష్.

"అరే... విన్నేరా..." రెట్టించాడు.

"పోర్కుమ్మయ్‌రా... అమ్మను చూసి పిల్లనెత్తుకోవాల్రా... నువ్వీ జన్మలో బాగుపడవు" గొప్ప సత్యం చెప్పేవాడిలా ఫోజ్ పెట్టాడు.

నగేష్ 'హమ్మనీ – ఇది నీ ప్లాన్' అన్నట్లుగా చూస్తున్నాడు ఆశ్చర్యంగా. *

